జిల్లా కలెక్టర్‌తో బీదా, పాశం, కురుగొండ్ల భేటీ

నెల్లూరు కలెక్టరేట్, డిసెంబర్ 5, ప్రభాతవార్త సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ క్యాబిన్లో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లని నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ సభ్యులు బీదా రవిచంద్రతో కలిసి వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అభివృద్ధి కార్యాచరణలపై వాళ్లు చర్చించారు అనంతరం వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై కలెక్టర్‌తో చర్చించడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

- రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి

ఆత్మకూరు, జనవరి 5, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ప్రతి పౌరుడు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలను చేరుకోవాలని మంత్రి సూచించారు. మనకోసం, మన కుటుంబ సభ్యుల కోసం మనతోటి వారి ప్రాణాల రక్షణ కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించే అలవాటు చేసుకోవాలని మంత్రి ఆనం సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెరిగితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ పావని, కమీషనర్ గంగాప్రసాద్ , రవాణా శాఖ అధికారి రాములు, పోలీసు శాఖ అధికారులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కృష్ణాపట్నం దేవస్థానాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

ముత్తుకూరు, జనవరి 5, ప్రభాతవార్త మండలంలోని కృష్ణాపట్నం పంచాయితీలో ప్రసిద్ధి చెందిన సిద్ధేశ్వర, వేణుగోపాల స్వామి దేవస్థానాలకు సంబంధించి 2026 సంవత్సరం క్యాలెండర్‌ను సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఈఓ గిరికృష్ణ, దేవాలయాల అభివృద్ధి గురించి పలు విషయాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు పూర్తిగా అందించాలని చైర్మన్, ఈఓ కోరారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

రాష్ట్రంలో కావలి మూడవ స్థానం

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో సిఎం చంద్రబాబునాయుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని కావలి నియోజకవర్గం మూడవ స్థానాన్ని కైవసం చేసుకొందని ఎమ్మెల్యే టిడిపి కార్యాలయంలో సోమవారం 64మంది లబ్దిదారులకు రూ.38,68,372ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నియోజకవర్గ పరిధిలో 1218దరఖాస్తులు రాగా 862 మందికి రూ.7,26,43,349ల సిఎం రిలీఫ్‌పండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వైద్యసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు అందజేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అర్హులైన నిరుపేదలకు రిలీఫ్‌పండ్స్ చెక్కులను అందజేసి ఆదుకొంటున్నట్లు పేర్కొన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుల గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, సీనియర్ నాయకులు నాయుడురాంప్రసాద్, కండ్లగుంట మధుబాబు, దావులూరి దేవకుమార్, వల్లేరు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీతో భేటీ అయిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

నెల్లూరు క్రైమ్, జనవరి 5, ప్రభాతవార్త ఎమ్మెల్సీ, టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు బీద రవిచంద్ర, గూడూరు, వెంకటగిరి శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్, కురుగొండ్ల రామకృష్ణ నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లని సోమవారంవారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. గూడూరు, వెంకటగిరి నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలు నెల్లూరు జిల్లాలో విలీనం కావడంతో వారు జిల్లా ఎస్పీతో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు తెలుస్తోంది.

గృహాలు మంజూరైన ప్రతి ఒక్కరు

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొనాలి : కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, జనవరి 5 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేధికలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓనందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులందరూ టిడ్కో గృహాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహాలు మంజూరు అయిన వారందరూ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పాల్గొని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అనదికార లేవట్లులోని ప్లాట్లు యజమానులు, పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు ఎల్ఆర్ఎస్, బిపిఎష్ పథకాలను సద్వినియోగంచేసుకోవాలని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంలో మొత్తం వివిధ రకాల సమస్యలపై 51అర్జీలు వచ్చాయన్నారు. వాటి పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ చెన్నడు, ఎస్ఈ రహంతుజానీ, ఈఈ శేషగిరిరావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, టిపిఆర్ఓ వాసుబాబు, సిటిప్లానర్ రఘునాథరావు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు ఇన్చార్జి ఆర్డీవోగా నాగ సంతోష అనూష

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గూడూరు ఇంచార్జి ఆర్డీవో గా నాగ సంతోష అనూష బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కాళహస్తి ఆర్డిఓ ఇన్చార్జిగా భాను ప్రకాష్ రెడ్డి కొనసాగుతూ వచ్చారు. అయితే జిల్లాల విభజనలో భాగంగా గూడూరు నెల్లూరు జిల్లాలో కలవడంతో నెల్లూరు ఆర్డీవోగా పనిచేస్తున్న నాగ సంతోష అనూష ఇంచార్జిగా నియితులైనారు. గూడూరు డివిజన్ పరిధిలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అదేవిధంగా వన్ విలేజ్ వన్ మంత్ అని కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తేదీ నుండి 27వ తేదీ వరకు గూడూరు నియోజకవర్గంలో మొదటగా కందలి చిలుకూరు మండలంలో బల్లవోలు గ్రామాలను ముందుగా తీసుకోవడం జరుగుతుందని ఆ గ్రామాలకు అన్ని శాఖల అధికారులు, శాసనసభ్యులు వెళ్లి తక్షణం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపుతామన్నారు.

కండలేరులో 61.290 టీయంసీల నీటిమట్టం

రాపూరు, జనవరి 5ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో సోమవారం ఉదయానికి 61.290 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 1950 క్యూసెక్కుల నీరు జళాశయంలోకి వస్తుండగా జళాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1300 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1450 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

ఎన్నో ఏళ్ల ప్రజల కలకు రూపం : పొట్టేపాలెం బ్రిడ్జి శంకుస్థాప

నెల్లూరు రూరల్ జనవరి 5 ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాలెం గ్రామంలో పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జి నిర్మాణానికి నేడు ఘనంగా శంకుస్థాపన జరిగింది. దశాబ్దాలుగా ప్రజల కలగా నిలిచిన ఈ బ్రిడ్జి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పట్టుదల, పోరాట ఫలితంగా సాధ్యమైందని పలువురు ప్రముఖ నాయకులు ఈ సందర్భంగా ప్రశంసలు కురిపించారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఏ పనిని పట్టుకుంటే అది తప్పకుండా పూర్తి అవుతుందన్నారు. ప్రజల్లో ఉండే నాయకుడిగా ఆయన నిరంతరం సమస్యలపై పోరాడటం వల్లే ఈ బ్రిడ్జి సాధ్యమైందని కొనియాడారు. కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, ఒకే వేదికపై అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఇంత పెద్ద అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడమే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నాయకత్వ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. విద్యార్థి దశ నుంచే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో తనకు సన్నిహిత సంబంధం ఉందని శాసనమండలి సభ్యులు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర పేర్కొన్నారు. ఈ జిల్లాలో యువజన నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చి, మూడు దశాబ్దాల అనంతరం ఎమ్మెల్యేగా ఎదిగిన అరుదైన నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, యువనేత నారా లోకేష్ సహకారంతో పొట్టేపాలెం కలుజుపై బ్రిడ్జి హామీని నెరవేర్చగలిగామని తెలిపారు. ఫిబ్రవరి నెలాఖరులో ములుమూడి కలుజుపై బ్రిడ్జికి కూడా శంకుస్థాపన చేసి, మూడు నెలల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉండటమే తనకు ఇష్టమని, తనను నమ్ముకున్న కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సీపారెడ్డి వంశీధర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, సీపీఐ, సీపీఎం, జనసేన నాయకులతో పాటు అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనడం విశేషం. అలాగే టీడీపీ నాయకులు, దేవస్థాన ఛైర్మెన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అభివృద్ధికి చిరునామ కూటమి ప్రభుత్వ పాలన : కొరుటూరులో అపూర్వ స్వాగతం

ఇందుకూరుపేట, జనవరి 5, ప్రభాతవార్త ప్రజలు తమను ఆదరిస్తున్న తీరు చూస్తుంటే ఎన్నికల విజయోత్సవాన్ని తలపిస్తుందన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఇందుకూరు పేట మండలంలో కొరుటూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంఖుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలిసి ఆయన పాల్గొని విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ ఒ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ఎంఎస్ఎంఇ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వేమిరెడ్డి దంపతులను గుర్రపు బగ్గీ స్వారీ చేస్తూ చేరుకున్నారు. రావెళ్ల వీరేంద్ర నాయుడు కి జన్మదిన శుభకాంక్షలు తెలిపాక కొరుటూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 190కి పైగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తున్నట్టు తెలిపారు. వాటర్ ప్లాంట్ ఇన్స్టాలేషన్ తో పాటు మెయింటెనెన్స్ కూడా విపిఆర్ ఫౌండేషన్ చేస్తుందన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో దివ్యాంగులకు 50 కు పైగా బ్యాటరీ ట్రై సైకిల్స్ అందచేసినట్టు ఎంపి వేమిరెడ్డి వెల్లడించారు. విపిఆర్ నేత్ర ద్వారా ఉదయగిరి ప్రాంతంలో వేలాది మందికి కంటి పరీక్షలు చేసి దృష్టి లోపం వున్న వారిని గుర్తించి దాదాపు 7 వేల మందికి కంటి అద్దాలు పంపిణి చేశామన్నారు. త్వరలో కోవూరు నియోజకవర్గంలో కూడా విపిఆర్ నేత్ర సేవలను అందుబాటులోనికి తెస్తామన్నారు.

◆ **అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ** అధికారం అనేది హోదా కాదని అది ఒక బాధ్యతని ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. ప్రభుత్వ ప్రగతి ఫలాలను ప్రతి గడపడమే లక్ష్యంగా పని చేస్తున్నానన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ కొరుటూరు గ్రామంలో 5 కోట్ల 34 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా వుందన్నారు. కూటమి ప్రభుతం అధికారంలోనికి వచ్చాక 40 లక్షలతో కొరుటూరు గ్రామం నుంచి కొరుటూరు పట్టపుపాళెం వరకు రెండు సిమెంట్ రోడ్డు నిర్మాణం, 41 లక్షలతో కొరుటూరు పట్టపుపాళెంలో పాఠశాల భవనం 34 లక్షలతో పిడి కండ్రిగ వద్ద బస్ షెల్టర్ నిర్మాణాలు చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. 36 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్, 6 లక్షల 70 వేలతో ఎస్టీ కాలనీలో టివి రూం, 14 లక్షలతో హరిజనవాడలో అంగన్ వాడి భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. 2 కోట్ల 60 లక్షలతో కొరుటూరు నుంచి మైపాడుకు తీగి నిర్మాణం చేపట్టామని కొల్లిమిట్టపాళెంలో 28 లక్షల తాగునీటి అవసరాల కోసం ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ 35 లక్షలతో సాగునీటి కాలువల మరమత్తుల కోసం వెచ్చించామన్నారు.

◆ కూటమి ప్రభుత్వంలో అమలైన పెన్షన్ల పెంపు, దీపం 2, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యాకార సేవలో తదితర సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపితే 4 వేల 498 కోట్ల రూపాయల ట్రూఅప్ భారాన్నిప్రభుత్వమే మోసేలా నిర్ణయం తీసుకొని చంద్రబాబు నాయుడు యూనిట్ కు 13 పైసలు తగ్గించారన్నారు. గత ప్రభుత్వ పాలనలో అక్వా రైతులకు యూనిట్ కు 3 రూపాయల 50 పైసలు వసూలు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు 1 రూపాయ 50 పైసలకు తగ్గించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు వివరించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న విపిఆర్ విద్య, వైద్యం, విపిఆర్ వికాసం తదితర సేవా కార్యక్రమాలు గురించి ఆమె మాట్లాడుతూ విపిఆర్ అమృతధార ద్వారా జిల్లా వ్యాప్తంగా 190 కి పైగా వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దృష్టి లోపం వున్న వారికి ఉచిత పరీక్షలు కంటి అద్దాలు అందచేసే విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విపిఆర్ నేత్ర సేవలను త్వరలోనే తీర ప్రాంత పట్టపు పాళాలలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెముకుల కృష్ణ చైతన్య, టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, గంగపట్నం చాముండేశ్వరి ఆలయ చైర్మన్ గుండాల కృష్ణ రెడ్డి, గుండాళ్ళమ్మపాలెం సొసైటీ అధ్యక్షులు వినీల్ రెడ్డి, ఇందుకూరు పేట అగ్రికల్చర్ సొసైటీ డైరెక్టర్ పెనుబల్లి కృష్ణ చైతన్య, ఇందుకూరు పేట అగ్రికల్చర్ సొసైటీ ఛైర్మన్ గండవరపు అమరనాథ్ రెడ్డి, సోమరాజుపల్లి సర్పంచ్ దేవిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డిలతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

క్షేత్ర,ప్రకృతి వ్యవసాయ పంటలను ఢిల్లీ టీం పర్యటన

విడవలూరు, జనవరి 5 ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయ పంటలను కౌన్సిల్ ఆఫ్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ ఢిల్లీ అపూర్వే ఖండేల్‌వాల్, ఫెలో టీమ్ సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్,డా. పావని సచ్‌దేవా విడవలూరు మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా ప్రకృతి వ్యవసాయ విక్రయాల కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అమలవుతున్న విక్రయ విధానాలు, రైతులకు కలుగుతున్న లాభాలపై, వివిధ పకృతి రకాలను సందర్శించారు. ముదివర్తి గ్రామంలో వరి సాగులో వాడే ఎరువులను రైతు స్వయంగా ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని ప్రదర్శించి, దాని ఉపయోగాలు వివరించారు. చెలికల, వావిళ్ల గ్రామాలలో ఆదర్శ రైతులు, మహిళా రైతులతో సమావేశమై, వారు ప్రకృతి వ్యవసాయంలోకి ఎలా వచ్చారు, ఎదుర్కొన్న సవాళ్లు, వాటిని ఎలా అధిగమించారు అనే అంశాలపై విశదంగా చర్చించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరిథ్ర, ఆరోగ్య,వర్యావరణ ప్రయోజనాలు ఎలా పొందుతున్నారో కూడా తెలుసుకున్నారు. ఈ పర్యటనలో డీపీఎం కే. కన్నయ్య, రీజినల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవి చంద్ర, ఆర్ వై ఎస్ ఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ నితీష్ కుమార్,పకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి కవిత రాణి, సిబ్బంది శిరీష, అర్చన తదితరులు పాల్గొన్నారు.

నువ్వురుపాడులో మీ భూమి-మీహక్కు

ఆత్మకూరు, జనవరి 5 ,ప్రభాతవార్త : అధికారం చేపట్టిన వెంటనే రైతుల భూ హక్కులను హరించే లానయండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. "మీ భూమి-మీహక్కు" నినాదంతో సోమవారం ఆత్మకూరు మండలం నువ్వురుపాడు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రాజముద్ర , క్యూ ఆర్ కోడ్‌తో జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకాలు చెల్లని నోట్లతో సమానమని, విలువ లేనివని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం జారీ చేస్తున్న పట్టాదారు పాస్ పుస్తకాలు రిజర్వ్ బ్యాంక్ జారీ చేసే కరెన్సీ నోట్ల వలె చట్టబద్ధత విలువ, భద్రత కలిగినవన్నారు. ప్రభుత్వరాజముద్రతో జారీ చేసిన పాస్ పుస్తకాల్లోని క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే భూ యజమానికి సంబంధించిన పూర్తి వివరాలు వెంటనే కనిపిస్తాయన్నారు. రైతుల భూ హక్కులకు చట్ట బద్ధ భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 2026 డిసెంబరు నాటికి రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థలోని లోపాలను పూర్తిగా ప్రక్షాళన చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈసందర్భంగా నువ్వురుపాడులోని అంతర్గత సిమెంటు రోడ్డను ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు నిర్వహించారు.

ఎవరూ ఊహించని విధంగా సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేశాం - ఆనం ప్రజలపై భారం పడకుండా ఆర్టిసి సంస్థకు ప్రభుత్వమే కోట్లాది రూపాయలు చెల్లిస్తూ ఉచిత బస్సు-స్త్రీ నిధి పథకాన్ని అమలు చేస్తుందని, అన్నా క్యాంటీన్ ద్వారా ఇప్పటివరకు 4కోట్ల మందికి భోజనం చేశారని, కోట్లాది రూపాయలతో పెన్షన్లు క్రమం తప్పకుండా అందిస్తున్నా మన్నారు. గ్యాస్ సంస్థలకు ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తూ ప్రజలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తుందన్నారు. త్వరలోనే 3వ విడత అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని, విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొస్తూ విద్యుయత్ ట్రూ అప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశామన్నారు. మెగా డియస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని, కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేశామన్నారు. ఆగస్టు నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభిస్తామని దగదర్తి లో డిసెంబర్ చివరి నాటికి విమానాశ్రయాన్నిపూర్తిచేసేందుకు ప్రభుత్వం ముందకు సాగుతందని మంత్రి ఆనం రామానారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోపు అర్జీల పరిష్కరం

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

- ఉపాధి హామీ పథకం కింద 125 రోజుల పని దినాలకు గోడ పత్రిక ఆవిష్కరణ

- పరిష్కార వేదికకు 395 అర్జీలు

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 5, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్ల, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డి.పి.ఓ వసుమతి, డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్‌యల్‌ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో నూతనంగా ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను ఏర్ప

నిబంధనలక విరుద్ధంగా నిర్మిస్తున్న నిర్మాణంను తొలగించాలి

వారికి సహకరిస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని

నెల్లూరు కార్పోరేషన్, జనవరి 5 ప్రభాతవార్త : నెల్లూరు కార్పో రేషన్ పరిధిలోని సచివాలయం 6/2లో గల మాలకొండరెడ్డి నగర్‌వీధిలో టౌన్‌ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధం గా నిర్మిస్తున్న నూతన నిర్మాణంను తొలగిం చాలని సోమ వారం కార్పోరేషన్‌లోని కమాండ్ కంట్రో ల్‌హాలులో జరిగిన పిజిఆర్ఎస్ పిట్టి రాము మరో పదిమ ంది స్థానికులు కమి షనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులకు విరుద్ధంగా సవిటి కాలువపై రోడ్డును ఆక్రమించి ఇంటిముందు సెట్‌బాక్స్‌ను లేకుండా నిర్మిస్తున్నారని తెలిపారు. సచివా యాలు, కార్పరేషన్ టౌన్‌ప్లానింగ్ అదికారులైన ప్లానింగ్ కార్యదర్శి రామక్రిష్ణ, అబిలాష్‌లు వచ్చి నిబం ధనలకు వ్యతిరేకంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని ప్రోత్సహించారని చెప్పారు. ఈ నిర్మాణాలకు ప్రోత్సహించిన టౌన్‌ప్లానింగ్ టిపిబిఓ, ప్లానింగ్ కార్యదర్శిలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆక్రమణ నిర్మాణంను తొలగించాలని పిర్యాదులో పేర్కొన్నారు.

స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మా రేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని గ్రామ పంచాయతీ కార్యాల యంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ వై. విజయ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పట్ల కూడా ప్రజలు తమవంతు సహకారం అందించాలన్నారు. సంక్రాంతి నాటికి గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా మారాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా పాలక వర్గాలు కూడా దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ వార్డు సభ్యులు అశోక్‌కుమార్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రావులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, డ్వామా టీఏ సాధిక్ ఉన్నారు.

రాజశేఖర్ అకాల మరణం తీరని లోటు

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : కోవూరులోని ఎన్జీవో భవనంలో సోమవారం ఇటీవల మృతిచెందిన ఎన్‌టీపీ రిపోర్టర్ రాజశేఖర్ సం తాప సభ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గ మీడియా మిత్రుల సహకారంతో అన్ని పార్టీల నాయకులు ఈ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజశేఖర్ అకాల మరణం మీడియాకు తీరని లోటన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సమాజానికి ఎప్పటికప్పుడు వార్తలు అందిస్తూ వారిలో చైతన్యం తెచ్చేలా రాజశేఖర్ దృష్టి పెట్టారన్నారు. ఆ భగవంతుడు ఆ కుటుం బానికి మనోధైర్యం ప్రసాదించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం రాజశేఖర్ చిప్రటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్‌కుమార్, మధుసూదన్‌రావు, వైసీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, కె. ప్రసాద్, మోషా, గయాజ్, మండల బీజేపీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ అధ్యక్షుడు రఘురామయ్య, నియోజకవర్గ పరిది లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

10న ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త: గూడూరు రెండో పట్టణ పరిధిలోని శ్రీ ముంగమూరు సీతమ్మ బ్రాహ్మణ భవనం నందు ఈ నెల 10వ తేది శనివారం ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు ముగ్గుల పోటీలు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆ సంఘం అధ్యక్షులు ఆనిమెళ్ళ శివ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గులకు కావలసిన రంగులు ముగ్గుపిండి మీరే తీసుకొని రావలెను అని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలకు వచ్చే మహిళలు ముందుగా తమ పేర్లను కమిటీ వారి దగ్గర ఈ నెల 8వ తేది గురువారం లోపల నమోదు చేసుకొనవలెను అని తెలిపారు. పోటీలో గెలుపొందిన మహిళలకు, మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడవ బహుమతి, కన్సిలేషన్ బహుమతులు ఇస్తామన్నారు. పేర్లు నమోదుకు అధ్యక్షులు, ఆనిమెళ్ళ శివ కుమార్ 9440450452, జనరల్ సెక్రెటరీ చిట్టమూరు శ్రీనివాసరావు 8639162403, ట్రెజరర్ ఉద్య లలిత 9959109108, కమిటీ సభ్యులును సంప్రదించాలన్నారు.

చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం

నెల్లూరు క్రైమ్, జనవరి 5, ప్రభాతవార్త: జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఖిప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 124 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాధిదారులతో యస్.పి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కావలికి చెందిన మహిళను, తన బంధువైన సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి తన ఫోన్ నెంబర్ తీసుకొని తరచు మాట్లాడుతూ సన్నిహితంగా ఉంటూ తను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరకంగా చనువుగా ఉండేవాడని, ఇప్పుడు పెళ్లి చేసుకోకుండా మొహం చాటేస్తూ దూరం పెడుతున్నాడని, అడిగితే తన కుటుంబ సభ్యులతో కలిసి గొడవకు వస్తున్నాడని, బెదిరిస్తూ ఇబ్బంది పెడుతున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. సైదాపురంకి చెందిన వృద్ధుని, తనకు ముగ్గురు కుమారులని, ఒక పెళ్లి కాని కుమార్తె తనతో ఉన్నట్లు, తన కుమారుడు శ్రీను తాను ఉంటున్న ఇంటి నుండి తరిమేసినట్లు, ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నట్లు, వేధిస్తున్నారని, తన జీవనోపాధి కోసం ఇచ్చిన ఇంటిని తిరిగి ఇప్పించాలని కోరారు. గూడూరు రూరల్ పరిధికి చెందిన మహిళను, సైదాపురంకి చెందిన వినోద్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకున్నట్లు, పెళ్ళైన రెండు నెలల తర్వాత భర్త కువైట్‌కి వెళ్ళినట్లు, వెళ్ళిన తర్వాత వీసా పంపించి నతనను కూడా తీసుకెళ్తానని నమ్మబలికి మూడేళ్ళైనా తీసుకొనిపోలేదని నిలదీయగా, అత్త మామ, ఆడపడుచులతో కలిసి రూ.10లక్షలు అదనపు కట్నంతెస్తేనే కువైట్‌కి తీసుకెళ్తానని ఇబ్బంది పెడుతు న్నట్లు, కట్నంతీసుకురావాలని వేధిస్తున్నారని, కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు. అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివా సులు రెడ్డి, పీసిఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొ న్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టాలి

నెల్లూరు క్రైమ్, జనవరి 5, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 36 బ్లాక్ స్పాట్‌ల పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలకు ఉపక్రమించాలని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల స్పష్టం చేశారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులతో బ్లాక్ స్పాట్‌లు, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించిన 36 బ్లాక్ స్పాట్‌లలో రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణ రక్షణ, భద్రతే ముఖ్య లక్ష్యంగా తీసుకొని, జిల్లా వ్యాప్తంగా పోలీసులు బ్లాక్ స్పాట్‌ల వద్ద స్పెషల్ డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. బ్లాక్ స్పాట్‌లలో వాహనదారులకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా హెచ్చరిక బోర్డులు, సరిపడా లైటింగ్ ఏర్పాటు, రేడియం స్టిక్కర్లు, ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వాహనదారులు కూడా అతివేగం ప్రమాదకరం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. వాహనదారులు ఇంటి వద్ద తమ కోసం కుటుంబ సభ్యులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తు చేసుకొని బాధ్యతగా వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ప్రామాణికత కలిగిన హెల్మెట్ ధరించాలి అని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్త ంగా డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని జిల్లా పోలీసులకు ఆదేశించారు. వాహనదారుల ఉల్లంఘనలైన సీటు బెల్ట్ ధరించకపోవడం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్ వంటి నేరాలకు జరిమానాలు విధించాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ప్రయాణించే వాహన దారులను అప్రమత్తం చేసే విధంగా జిల్లా వ్యాప్తంగా ఫేస్ వాష్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చిన 36 జీవోను వెంటనే అమలు చేయాలి

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : సహకార శాఖలో 2019 తర్వాత ఉద్యోగంలో చేరిన వారందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న ఎన్‌డీసీసీ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయం ఎదుట సోమవారం సహకార సంఘాల ఉమ్మడి నెల్లూరు జిల్లా యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన 36 జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. ఆరు సంవత్సరాల పాటు సొసైటీలో వెట్టిచాకిరీ చేసిన ఉద్యోగులను తొలగించాలని చర్యలు తీసుకోవడం దారుణమన్నారు. సహకార సంఘాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగుల నియామకాలను వెంటనే భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అమలయ్యేలా రిటైర్‌మెంట్ వయస్సును పెంచాలన్నారు. ప్రస్తుతం సొసైటీల ద్వారా కాకుండా జిల్లా సహకార బ్యాంకుల ద్వారా రైతులకు నేరుగా రుణాలు ఇస్తున్నారని, దీని వలన సహకార సంఘాలు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. ఈ విధానాన్ని మార్పు చేసి అన్ని సేవలు సహకార సంఘాల ద్వారానే రైతులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సహకార సొసైటీలో పనిచేస్తున్న ఉద్యోగులు చేస్తున్న రిలే దీక్షలకు సొసైటీ అధ్యక్షుడు శ్యామ్ సుందర్‌రెడ్డి తమ సంఘీభావం తెలిపారు. ఈదీక్షకు సహకార బ్యాంక్ చీఫ్ మేనేజర్ లక్ష్మి, బ్యాంక్ ఉద్యోగులు కూడా తమ సంఘీభావం తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ కృషి

నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 5, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ నేతలు ప్రజా సమస్యలపై స్పందించారు. సోమవారం నెల్లూరులోని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. వివిధ సమస్యలపై కార్యాలయానికి విచ్చేసిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. దివ్యాంగులకు పింఛన్ల మంజూరు, ముంగల దొరువు వద్ద స్థలం సమస్య, గుండె మార్పిడి చేయించుకున్న వారికి పింఛన్ మంజూరు, తదితర సమస్యలపై జిల్లా అధ్యక్షులు సిపాఎడ్డి వంశీధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, పలువురు పార్టీ నేతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలకు బీజేపీ ఆధ్వర్యంలో పరిష్కారానికి కృషి చేస్తామని ఫిర్యాదుదారులకు భరోసా కల్పించారు. ఇక నుంచి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రతి సోమవారం వివిధ రకాల సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తామని, ఈ సందర్భంగా పార్టీ నేతలు తెలిపారు. వాటి పరిష్కారానికి అధికారులను సంప్రదించి పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ముక్కు రాధాకృష్ణ గౌడ్, యశ్వంత్ సింగ్, ఎన్‌సీ పెంచలయ్య, మండ్ల ఈశ్వరయ్య, కరణం సుభాషిణి, మొగరాల సురేష్, హర్షవర్ధన్, చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి మండల అధ్యక్షులు సుధీర్, మింగా కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలను సహించేది లేదు

– ఎమ్మెల్యే కాకర్ల సురేష్ – వచ్చే స్థానిక ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తాం

వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త : తెలుగుదేశం ప్రభుత్వంలో వైసీపీ నాయకులు చేస్తున్న అరాచ కాలను సహించేది లేదని వారి ఆటలు ఇకపైన సాగవని, ప్రజలు బుద్ధి చెప్పిన వీరి బుద్ధి మారలేదని ఉద యగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎన్నో అరాచకాలు చేస్తున్నారని, వాటన్నింటిని ఇక సహించబోమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికి తెలుగుదేశం ఎంపీటీసీ సభ్యులైన గవ్వల మల్లిఖార్జున, యాకసిరి భవానిలను కిడ్నాప్ చేశారన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక జరిగిందని, వనిపెంట హైమావతిని మా ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారని తెలిపారు. మరో సారి వింజమూరు ఎంపీపీ స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుందన్నారు. మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, టీడీపీ నాయకుల ఆధ్వర్య ంలో విజయం సాధించామన్నారు. మండల అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ వనిపెంట హైమావతికి ఎంపీటీసీ సభ్యలకు, నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో 143 పంచాయతీలు 8 మండలాల ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కైవసం చేసుకుంటామన్నారు. వార్డు నెంబర్‌ను కూడా వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. వైసీపీ నాయకులు కుట్రలు మాని ప్రజాస్వామ్యానికి పాటుపడాలని హితవు పలికారు. కూటమి నేతలు ఎంపీటీసీ సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

లక్ష్మమ్మ నేత్రదానం స్ఫూర్తిదాయం

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : పట్టణంలోని వడ్డీపాలెంకు చెందిన కేరళ ఆయుర్వేద ఆసుపత్రి నిర్వాహకులు తురకా శ్రీనివాసులు తల్లి తురకా లక్ష్మమ్మ (82)సోమవారం తెల్లువారుజాము గుండెపోటుతో మరణించారు. విషయాన్ని రెడ్‌క్రాస్‌కు సమాచారం ఇవ్వడంతో నేత్రదాన ఏర్పాట్లు చేశారు. నెల్లూరు ప్రభుత్వాసుపత్రి కార్నియా రికవరీ స్పెషలిస్టు సునీల్ నేత్రాలను సేకరించారు. బిజెపి నాయకులు పల్లపు చిట్టిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్మమ్మనేత్రదానం మ ప్రాంతంలో పలవురికి స్ఫూర్తి దాయకం అవుతుందని తెలిపారు. రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి నేత్రదాత కుటుం బసభ్యు లకు ప్రశంసాపత్రం అందజేశారు. నేత్రదానంకు సహకరించిన ఆమె మనవళ్ళు చంద్రశేఖర్, దేవి వరప్ర సాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయినిలకు ఘన సత్కారం

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : సాయిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా కావలి రూరల్ మండలం, మార్కండేయపురం పాఠశాలలో భోజన విరామ సమయంలో సోమవారం సీనియర్ ఉపాధ్యాయినిలు సన్మాన గ్రహీ తలు సునంద, నిర్మల, సిఆర్ఎం. లక్ష్మిలను దుశ్శాలాలతో పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సాయిత్రిబాయి పూలే ఘనతను వారి త్యాగాన్ని తెలిపారు. సాయిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్తినిలు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం శ్రీరామ్‌పురం ఉపా ధ్యాయులు మల్యాద్రిరెడ్డి బాలి బాలికలకు, పెద్దలకు బట్టలు పంపిణీ చేపట్టారు. హెచ్ఎం చిన్నక్రిష్ణయ్య టి.రామక్రిష్ణారెడ్డిల సేవాగుణాన్ని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఆయా జయమ్మ, చిన్నమ్మలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కొడవలూరు, జనవరి5 ప్రభాతవార్త : ప్రభుత్వం రైతుల మేలు కొరకు ల్యాండ్ ట్రైటిలింగ్ యాక్టు రద్దుచేసి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ ఇళ్ల వద్దకే చేరు స్తామన్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రావడం జరుగుతుందని మండల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు హాజరుకావాలని కోరారు.

చంద్రబాబు నాయుడు కాలనీలో త్రాగునీటి కష్టాలు

కొడవలూరు, జనవరి 5 ప్రభాతవార్త : మండలం నార్త్ రాజుపాలెం పంచాయతీ చంద్రబాబు నాయుడు కాలనీలో గుక్కెడు త్రాగునీటి కోసం ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. కొన్ని నెలల నుండి కుళా యిలకు త్రాగునీరు సరఫరా సక్రమంగా అందడం లేదు, కుళాయిలకు ట్యాపులు లేవు, సైడ్ కాలువ ప్రక్కనే కుళాయిలు ఏర్పాటు చేయడంతో మురికి నీరు త్రాగు నీటిలో కల్తీగా ఏర్పడి అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు. జిల్లా అధికారులు స్పందించి త్రాగునీటి కోసం పడే కష్టాలను గుర్తించి పరిష్కరించాలని 12వ వార్డు నెంబర్ జులాది హరిప్రసాద్, పెంచలయ్య, రాజా, చిన్న పెంచలయ్య లు కోరుతున్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో ఏజెన్సీలు అంది స్తున్న దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతా ప్రమా ణాలు తప్పనిసరి అని మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచు లక్ష్మమ్మ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పీఆర్ఆర్ కాలనీ, ఎన్ఎస్ఆర్ కాలనీలో జరుగుతున్న ఎఫ్ఏ-3 పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలు మెనూను తప్పక అమలు చేయాలని, ఈ విషయంలో రాజీ పడే ప్రశక్తే లేదన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఏ-3 పరీక్షలు జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

వరుస కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు చేస్తున్న పోలీసులు

గూడూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త: నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ గీతా కుమారి తెలిపారు. నెల్లూరు జిల్లాలోని గూడూరు రూరల్ మండలం ఇందిరమ్మ కాలనీలో సోమవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వాజెండ్ల ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించామని, అలాగే గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమ పై వేధింపులను మహిళలు నిర్భయంగా పోలీస్టేషన్లో ఫిర్యాద చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని వాహనాలు నడిపే వారు అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని ఎవరైనా అనుమానితులు కన్పించినా, ఏదైనా సమాచారం ఉన్నా వెంటనే 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. గూడూర్ రూరల్ సిఐ కిషోర్ బాబు, ఎస్సైలు తిరుపతయ్య, మనోజ్ కుమార్, సురేష్ బాబు, శిరీష ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అకాడమి ప్రధాన కార్యదర్శిని కలిసిన పాఠశాల ఉపాధ్యాయులు

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : పచ్చిపాల రామ నాథమ్మ అకాడమి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జునరెడ్డిని సోమవారం వారి గృహంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శాలువా, పుష్పగుచ్ఛం , పూలమొక్కతో ప్రత్యేకంగా అభినందించారు. ఇప్పటికే ఈ పాఠశాల అభివృద్ధికి పచ్చిపాల రామనాథమ్మ అకాడమి ద్వారా లక్షలాది రూపాయలు వ్యయం చేసి విద్యార్థినులకు మరుగుదొడ్లు, సరస్వతి విగ్రహం, ప్రహరీ గోడ ఏర్పాటు చేశారు. ఈ మేరకు అకాడమి ప్రధాన కార్యదర్శిని కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతామాధురి, రజని, పర్వీన్ ఉన్నారు.

స్వచ్ఛ సంక్రాంతికి ప్రజలు సహకరించాలి

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : సంక్రాంతి నాటికి గ్రామాలన్నీ స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజల సహకారం అవసరమని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం మోడేగుంట , వేగూరు గ్రామాల్లో స్వచ్ఛ సంక్రాంతి గ్రామ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం లేనిదే ఏ పథకాలు పూర్తి స్థాయిలో విజయవంతం కావని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రజల భాగస్వామ్యం ఇందులో ఎంతైనా అవస రమన్నారు. అదేవిధంగా వికసిత్ భారత్ జీరామ్ కార్యక్రమంపై కూడా ప్రజలు పూర్తిస్థాయిలో అవగా హన చేసుకోవాలన్నారు. అనంతరం వేగూరు పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

నేడు ఇనమడుగులో గ్రామ సభ

**

వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామసభ

సంగం జనవరి 5 ప్రభాతవార్త : సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. చెత్తకుప్ప రహిత గ్రామాలుగా ప్రకటించడానికి ఈ సభలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి గ్రామా లను చెత్తకుప్ప రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడానికి ఈ సమావేశాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో 15 వ ఆర్థిక సంఘం నిధులపై తెలిపిన మార్గదర్శకాల మేరకు ఎంత ఖర్చు చేయాలో తెలియజేయడమైనది. ఈ గ్రామసభలో పిఎస్ ఉదయ్‌కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయించండి తహసిల్దారుకు ఎస్ఎంసి సభ్యుల వినతి

సీతారామపురం జనవరి 5 ప్రభాతవార్త : సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి హరిజనవాడ లో ప్రభుత్వ పాఠశాల కొరకు స్థలం కేటాయించాలని సోమవారం తహసిల్దారు షేక్.షజిహాకు ఆర్‌సిఎం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పులి గురవయ్య, ఎస్ఎంసి సభ్యులు సోమవారం అర్జీ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు మారంరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నియమి ంచుకోవడానికి ప్రభుత్వ భూమి సుమారు ఒక ఏకరాల అవసరం అవుతు ందని గ్రామానికి దగ్గరలో భూమిని కేటాయించాలని కోరామన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భూమిని కేటాయించి గ్రామస్తులకు సహకరించాలని కోరమన్నారు. గతంలో తమ గ్రామంలో ఆర్‌సిఎం పాఠశాల అందుబాటులో ఉండేదని ప్రస్తుతం ప్రభుత్వం ఆ పాఠశాలను రద్దు చేయడంతో తమ గ్రామం నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళాలంటే సుమారు రెండున్నార కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు వెల్లేందుకు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తహసిల్దారు దృష్టికి తీసుకొని వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఓ. శ్రీనివాసులు. అల్లూరయ్య, రామారావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాన్‌ను పరామర్శించిన రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మెన్

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శి మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్ సతీమణి టిడిపి సీనియర్ కార్యకర్తల మగ్బుల్‌జాన్ ఇటీవల మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ పైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మెన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్ స్థానిక అప్పావీధిలోని వారి గృహమునకు విచ్చేసి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. మస్తాన్‌తో వారి కున్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సిఎం నారా చంద్రబాబునాయుడు ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంజరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఆక్సా మజీద్ ఇమామ్ ఎస్‌కె.మహమ్మద్ సుహెల్ అహమ్మద్, హఫీజ్, షబ్బీర్, హుస్సేన్ ఎస్‌కె.బాషా, తదితరులు పాల్గొన్నారు.

గాలిపటాలు ఎగురవేయడంలో భద్రతలు పాటించాలి

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినం సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడంలో భద్రతలు పాటించాలని పట్టణ ఒకటవ సెక్షన్ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.నాగార్జున సోమవారం తెలిపారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకుంటూనే విద్యుత్ ప్రమాదల బారిన పకుండా వినియోగదారులందరూ సూచనలను తప్పని సరిగా పాటించాలని తెలిపారు. గాలిపటాలను ఎప్పుడూ విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్‌కు దూరంగా బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే ఎగురవేయాలన్నారు. గాలిపటాలు ఎగురవేసినపుడు వాటికి ఉండే దారం పొరపాటున విద్యుత్ లైన్లను తాకినపుడే గాలిపటం ఎగురవేస్తున్న వారికే కాకుండా పక్కనే ఉన్న వారికి కూడా విద్యుత్‌షాక్ తగిలే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్‌లైన్‌కు తగులుకొన్నప్పుడు దారాన్ని ఇనుపరాడ్లతో లేదా ఇతర లోహవస్తువులను ఉపయోగించరాదన్నారు. అత్యసవస సమయాల్లో 1912నెంబర్‌కు కాల్‌చేసి సమీపంలోని సెక్షన్ ఫిర్యాదు చేస్తే సిబ్బంది వచ్చి తొలగిస్తారన్నారు. మెలుకవలు పాటిస్తూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.

శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

గూడూరు రూరల్, జనవరి 5, ప్రభాతవార్త : స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ మెన్ క్రికెట్ టోర్నమెంట్ జనవరి 5,6 తేదీలలో జరగనున్న సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సింహాద్రి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీలో ఎస్‌వి ఆర్ట్స్ కాలేజీ గూడూరు, ఎస్‌కేఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, సూళ్లూరుపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, శ్రీ శ్రీనివాస కాలేజీ గూడూరు తలపడనున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు శారీరక సామర్థంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, ఎస్‌కే ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ పి. నారాయణరాజు సేవలు ప్రశంసింపదగినవని, విద్యార్థిని విద్యార్థులు తమ విద్య కోర్సులతో పాటు క్రమశిక్షణతో క్రీడల్లో కూడా రాణించి ప్రతిభావంతులు కావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, యూనివర్సిటీ తరపున వచ్చిన అబ్జర్వర్ ఎం. రవీంద్ర బాబు, సూళ్లూరుపేట గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ అమ్మాజీ, అధ్యాపకులు డాక్టర్ కే. శివ ప్రసాద్, డాక్టర్ గోవిందు సురేంద్ర, శ్రీధర్ శర్మ, డాక్టర్ ఝాన్సీ వాణి, కృపా కరుణ వాణి, డాక్టర్ కె. కోటేశ్వరరావు, కిరణ్మయి, డాక్టర్ పీర్ కుమార్, కె.రవి రాజు, లక్ష్మి హిమబిందు, తదితర అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఐటిడిపి నాయకులు

తిరుమల శెట్టి సతీష్ నాయుడు

ముత్తుకూరు, జనవరి 5, ప్రభాతవార్త : బ్రహ్మదేవం పంచాయితీలోని ఐటిడిపి నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు పాల్గొని సోమవారం రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఆయన అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు ఈ గ్రామ సభలు ద్వారా పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నన్నం ధీనయ్య, నాటారి నాగేంద్రబాబు, విష్ణువర్ధన్ రావు, అంకయ్య, దాసరి శ్రీనివాసులు, విఆర్ఓ నారాయణ, రైతులు పాల్గొన్నారు.

మామిడిపూడిలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమం

ముత్తుకూరు, జనవరి 5, ప్రభాతవార్త : మామిడిపూడిలో మీ భూమి - మీ హక్కు కార్యక్రమంలో సోమవారం తహశీల్దార్ స్వప్న పాల్గొని రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్వప్న మాట్లాడుతూ మీ భూమి మీ హక్కు కార్యక్రమం ద్వారా రైతులకు సంపూర్ణ భూ యాజమాన్య హక్కులు కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజ్యముద్రతో పాటు క్యూఆర్ కోడ్ వంటి భద్రతా ప్రమాణాలతో నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులకు విఆర్ఓ పాసుపుస్తకాలు పంపిణీ చేస్తారని, దగ్గరుండి ఆన్‌లైన్‌లో చేపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసర్వే డిటి జహీర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎంపి వేమిరెడ్డి సేవలు ప్రశంసనీయం

సీతారామపురం జనవరి 5 ప్రభాతవార్త: నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆద్వర్యంలో విపిఆర్ పౌండేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సేవలు అమోఘమని సీతారామపురం బిట్ -1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజు పేర్కున్నారు. సోమవారం సీతారామపురంలోని నారాయణమ్మ పేట వద్ద విపిఆర్ పౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసి విపిఆర్ నేత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని కంటి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు నెల్లూరు జిల్లా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో విపిఆర్ పౌండేషన్ ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్యపరీక్షలు కంటి పరీక్షలు చేయించి వెంటనే కంటి అద్దాలను అందిస్తు వికలాంగులకు ట్రైసైకిళ్ళు గ్రామగ్రామన మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి మంచి నీటి సరఫరా అందిస్తు ఎవ్వరైన అపద అని దగ్గరకు వెళితే సహాయం చేసే గొప్ప మనస్సున్న వ్యక్తి విపిఆర్ అని ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి రామిశెట్టి తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

సీమాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 5, ప్రభాతవార్త : సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సీమాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వర్కి ంగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య పలువురు దప్పు, ఎమ్ఆర్ఎఫ్ కళాకారులు కలెక్టర్ హిమన్ష్ శుక్లకు వినతి పత్రం సమర్పించారు.

పొదలకూరు బస్టాండ్ సెంటర్లోని అంగళ్లను క్రమబద్ధీకరించండి

- బిజెపి నేత రమేష్ కలెక్టర్‌కు విజ్ఞప్తి

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 5, ప్రభాతవార్త : పొదలకూరు పంచాయతీ బస్టాండ్‌లో అంగళ్లను క్రమబ ద్ధీకరించాలని కలెక్టర్ ప్రజా విజ్ఞప్తి దినంలో బిజెపి ఫిర్యాదు చేసింది. బిజెపి నేత మిడతల రమేష్ ఆధ్వర్యంలో మండల బిజెపి శాఖ ప్రభుత్వం దృష్టికి బస్టాండ్ సమస్యను తీసుకువెళ్లారు. పంచాయతీ బస్టాండ్ సెంటర్లో ఆర్టీసీ బస్సులు నిలుస్తాయి. ప్రతిరోజు సాయం సమయంలో విద్యార్థులు వ్యాపారస్తులు గ్రామస్తులతో పంచాయతీ బస్టాండ్ నిత్యం రద్దీగా ఉంటుంది. అంగళ్ళ వరకు ఉన్నాయి. ఆ అంగళ్లు వరుస క్రమంలో లేకుండా ముందు వెనుకకు ఉండడం వలన ప్రత్యేకంగా పాఠశాల కళాశాల విద్యార్థులు బస్సుల కోసం ఎదురుచూస్తూ ఉంటారు. మా వ్యాపారంగలకు అడ్డంగా ఉన్నారని అంగడి నిర్వహకులు విద్యార్థులను నిలబడవద్దని పక్కకు జరగమని చెప్తున్నారు. వాస్తవంగా విద్యార్థులకు ఆ ప్రాంతంలో నిలబడడం తప్పనిసరి అవుతుంది. ప్రజల రద్దీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్టాండ్ సెంటర్లోని అంగళ్లను క్రమబద్ధీకరించాలని బిజెపి నేత రమేష్ విజ్ఞప్తి చేశారు.

పట్టాదారు పాస్ పుస్తకాలతో రైతులకు న్యాయం

తోటపల్లి గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త : మండలంలోని పొట్లపూడి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడిందని టిడిపి యువ నేత నాసిన గిరీష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో జరిగిన భూ సర్వేలో అనేక లోపాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని, పాస్ పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి ఫోటో ఉండటంతో రైతుల్లో అనవసరమైన ఆందోళన నెలకొందని గిరీష్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ లోపాలను సరిదిద్దుతూ 22ఏ సవరణకు జీవో జారీ చేసి రైతులకు భరోసా కల్పించిందన్నారు. ఈ సవరణ ద్వారా రైతులతో పాటు మాజీ సైనికులు, ఇతర వర్గాలకు కూడా న్యాయం జరుగుతుందని గిరీష్ వివరించారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా కృషి చేస్తున్న టిడిపి యువ నేతగా గిరీష్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యశ్వంత్, బుట్టి మల్లికార్జున, ఈగ కృష్ణయ్య, కేతగాని వెంకటరమణయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక గ్రామసభలు

తోటపల్లి గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త : మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉత్తర్వుల మేరకు మండలవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో సోమవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ గ్రామసభలు క్రమబద్ధంగా జరిగాయి. మండలంలోని చింతోపు గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభ పంచాయతీ కార్యదర్శి ఎన్. మంజుల అధ్యక్షతన జరిగింది. ఈ సభలో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు, వాటి అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక, చేపట్టాల్సిన పనుల నిర్ణయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు తెలిపారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, పనుల నిర్వహణ, పారదర్శకత, లబ్ధిదారుల హక్కులు వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామస్థులు తమ అవసరాలు, సూచనలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇదే తరహాలో తోటపల్లి గూడూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో కూడా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి, గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పథకాలపై చర్చలు జరిపినట్లు అధికారులు తెలిపారు.

దామవరం గ్రామంలో పాస్ పుస్తకాలు పంపిణీ

దగదర్తి, జనవరి 5, ప్రభాతవార్త : దగదర్తి మండలంలోని దామవరం గ్రామంలో రైతులకు నూతన భూమి హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. కొత్త ప్రభుత్వ రాజముద్రతో కలిగిన పాత పట్టా బుక్‌లు మండల రెవెన్యూ సిబ్బందితో కలిసి దామవరం గ్రామ టీడీపీ అధ్యక్షులు అయితా మహేష్ ఆధ్వర్యంలో మండల యూనిట్ ఇన్‌చార్జి మారుబోయిన వేణుగోపాల్ కలిసి రైతులకు కొత్తపట్టాదారు పాస్ పాస్ బుక్కులను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో కలిగిన రైతుకు భూమి హక్కు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి రవీంద్రనాయుడు పరామర్శ

దగదర్తి, జనవరి 5, ప్రభాతవార్త : దగదర్తి మండలం తురిమెర్ల గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు హరిబ్రహ్మం అత్త అనారోగ్యంతో అకాల మరణం చెందారు. వారి కుటుంబ సభ్యులను దగదర్తి మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయ కులు, మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని నివాళులర్పించారు. ఆయనతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

దుండిగం గ్రామంలో గ్రామ సభ

దగదర్తి, జనవరి 5, ప్రభాతవార్త : కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశానుసారం దగదర్తి మండలం దుండిగం గ్రామంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణ పాల్గొని పేదలకు ఇళ్ల స్థలాలు పొలాలకు సంబంధించి 1బి, అడంగల్, రెవెన్యూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ గ్రామ సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకం లాభదాయకం.. పొదుపు మహిళలకు చక్కని అవకాశం

వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త : పెరటి కోళ్ల పెంపకం లాభదాయకమని, పొదుపు మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. సోమవారం వింజమూరులోని వెలుగు కార్యాలయ ప్రాంగణంలో పెరటికోళ్లను పొదుపు మహిళలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వింజమూరు మండలంలో 100 యూనిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క యూనిట్‌కి 11 కోళ్లు చొప్పున మూడు పుంజులు, 8 కోళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. 3300 ఒక్కొక్క యూనిట్ విలువ కాగా, 300 రూపాయలు మెడికల్ కిట్ కూడా అందులో ఉంటుందన్నారు. దీని కోసం ప్రత్యేక ప్రాంగణం అవసరం లేదని, ఇంటి పెరటి ఆవరణంలో వీటిని పెంచవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఎన్నో ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని కుటుంబానికి భరోసాగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ముంతా శ్రీనివాసులు, ఏపీఎం సుధాకర్, సీసీలు పొదుపు మహిళలు తదితరులు ఉన్నారు.

గిన్నిస్ రికార్డు సాధించిన సంయుక్త నృత్యకళా నిలయం చిన్నారులకు అభినందనలు

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సుమారు 6వేల మంది కూచిపూడి కళాకారులు చేసిన కూచిపూడి బృందం నాట్యం గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. ఈ ప్రదర్శనలో కావలి సంయుక్త నృత్య కళా నియలం 9మంది చిన్నారులు, జి.ఖ్యాతి, పామూరు, మోక్షిత, సాయిశ్రీ, పామూరు, సుగాత్రిక, సాయి శ్రీసిహెచ్ శివ తనుశ్రీ, ఈత ముక్కల క్రిష్ణప్రియ, యు.తన్విక, పి.హన్విక, పి.రుత్విక, డి.నేహాంజలిలు స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమవారం నృత్య కళా నిలయం గురు గంగపట్నం లిఖితను, చిన్నారులకు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్రలు పాల్గొన్నారు.

Form No: INC19

కంపెనీస్ యాక్ట్, 2013 యొక్క సెక్షన్ 8 మరియు కంపెనీస్ (ఇన్కార్పొరేషన్) రూల్స్, 2014 లోని రూల్ 22(1)(బి) ప్రకారం

పబ్లిక్ నోటీస్

ఈ నోటీస్ జారీ చేయబడింది. IK NOPS MEMBERS ASSOCIATION, (సెక్షన్ 8 కింద నమోదు చేయబడిన సంస్థ) CIN: U85320AP2018NPL109322, నమోదిత కార్యాలయం: 16-9-367, హిమాలయ అపార్ట్మెంట్స్, బ్యాంక్ కాలనీ, నెల్లూరు – 524002ఈ సంస్థ తమ సెక్షన్ 8 లైసెన్సును సమర్పించి, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారేందుకు (స్వచ్ఛంద లిమిటింగ్ అప్ ఉద్దేశంతో) ప్రాంతీయ డైరెక్టర్ (Regional Director), సౌత్ ఈస్ట్ రీజియన్, మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, హైదరాబాద్ వారి వద్ద దరఖాస్తు చేసింది.

ఈ మార్పు వల్ల ఏవైన హక్కులు లేదా ప్రయోజనాలు ప్రభావితం కాయ్యే అవకాశం ఉన్నట్లయితే, వారు తమ వ్రాతపూర్వక అభ్యంతరాలు తెలిపే, ఈ నోటీస్ ప్రచురితమైన తేదీ నుండి 21 రోజుల లోపు, క్రింద పేర్కొన్న రిజనామాకు పంపవచ్చును: ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, GSI పోస్ట్, నాగోలు, ఇంద్రగూడ, హైదరాబాద్ – 500068.

IK NOPS MEMBERS ASSOCIATION తరపున

స్థలం: నెల్లూరు తేదీ:05-01-2026 కె. మాధవ రెడ్డి, డైరెక్టర్, DIN: 08238166

వికసిత్ భారత్- జి రామ్ జి గ్రామసభ

వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త : వింజమూరు పంచాయతీ ప్రాంగణంలో వికసిత్ బారత్ జి రామ్ జి కార్యక్రమాన్ని పంచాయతీ ఈవో రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టాన్ని ప్రవేశపెట్టి ఉపాధి హామీ పని దినాలను 125 రోజులకి పెంపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు చేయడం, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే స్వచ్ఛ సంక్రాంతి-స్వచ్ఛ వింజమూరు అనే నినాదంతో పట్టణం స్వచ్ఛత వైపు పరుగులు పెడుతుందన్నారు. సంక్రాంతి లోపు పట్టణంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ సిబ్బందికి దిశా నిర్దేశం చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నూతనంగా ఎంపికైన వనిపెంట హైమావతి పాల్గొన్నారు. ముందుగా ఆమెకు పంచాయతీ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సృజన, మండల కన్వీనర్ నర్సారెడ్డి, ఉప సర్పంచ్ సుశీల, ఏపీవో శ్రీనివాసులు, మండల నాయకులు, ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

కోటలో సహకార సంఘ ఉద్యోగులు ధర్నా

కోట, జనవరి 5 ప్రభాతవార్త : సహకార సంఘంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు కోట సహకార బ్యాంకు ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు, ఊనుగుంటపాలెం సిఇఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు తమ సమస్యల పరిష్కారానికి నిరాహార దీక్ష చేపడుతున్నట్లు చెప్పారు. జీఓ నంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సహకార సంఘాల షేర్ ధనంపై 6 శాతం డివిడెంట్ ఇవ్వాలని, సొసైటీ ఉద్యోగులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలని, 2019 నుంచి 2024 వరకు పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ఎన్‌సిసిబి బ్యాంకు ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. ఈ ధర్నాలో ఊనుగుంటపాలెం, నెల్లూరుపల్లి కొత్తపాలెం, చిట్టేడు, తిన్నెలపూడి, సిద్ధవరం సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

మద్దాలి ట్రస్టుచే ఆర్థిక సహాయం

కోట, జనవరి 5 ప్రభాతవార్త : కోట దళితవాడలో మృతిచెందిన నాగయ్య కుటుంబ సభ్యులు శ్రీనివాసులుకు కోటలోని మద్దాలి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్‌బాబు, తూపిలి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మద్దాలి సర్వోత్తమరెడ్డి ట్రస్ట

అపస్మా సేవలు అభినందనీయం : ఎంపిడిఒ రంతులయ్య

బుచ్చి జనవరి 5 ప్రభాతవార్త సమాజానికి, విద్యార్థులకు అపస్మా అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంపిడిఒ ఎస్ రంతుల్లయ్య అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ఎంఇఒ కార్యాలయం ప్రాంగణంలో అందుల లిపి సృష్టికర్త లూయి బ్రెయిలీ 217 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అంధత్వాన్ని కళ్ళతో కాదు హృదయంతో చూడాలని గొప్ప సందేశాన్ని మహానీయుడు లూయి బ్రెయిలీ అని అన్నారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్ల కౌసల్యమ్మ మహిళా కళాశాలలో హిందీ ఉపన్యాసకులుగాన పనిచేస్తున్న డాక్టర్ సురేంద్ర ఉత్తేజకరమైన ప్రంగంతో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ముగ్గులయ్యారు. అందుడైనప్పటికి డాక్టరేట్ సాధించిన విధానాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. దివ్యాంగులకు సులభతరంగా విద్యను అందించడానికి 25 వేల రూపాయాలు బోధనోపకరణములను సమకూర్చిన ప్రవేటు స్కూల్స్ కరస్పాండెంట్స్‌ను ప్రశంసించి తస్కతరించారు. సహిత విద్య జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్ మాట్లాడుతు ప్రభుత్వం దివ్యాంగుల కోసం అందజేస్తున్న అన్ని రకాల సేవలను తల్లిదండ్రులు వినియోగించుకోని ఉన్నత స్థానానికి పిల్లలు చేరేలా కృషి చేయాలన్నారు. అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతన శ్రీదర్ మాట్లాడుతు ఎక్కడ అవసరమని తెలిసినా సేవలించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. లూయి బ్రెయిలీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భోజన సదుపాయం కల్పించిన దాత దొడ్ల కోదండరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎం.దిలీప్‌కుమార్, పివీరత్నం, జిల్లా కో ఆర్డినేటర్ ప్రసాద్,అపస్మా టౌన్ ప్రెసిడెంట్ అయుబ్ ఖాన్,కోవూరు నియోజకర్గం సెక్రటరీ ఎస్ మల్లేశ్వరరెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, సహిత విద్య ఉపాధ్యాయులు నారాయణ, మనోహర్ శేషమ్మ, శ్రీనివాసులురెడ్డి,ప్రవేటు స్కూల్స్ కరస్పాండెంట్స్, ఈకార్యక్రమంలో భాగంగా ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్స్‌ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేడుకగా పోలేమ్మ తల్లికి మండల పూజలు

బుచ్చి జనవరి 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కొట్టాలు గ్రామంలో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, ఆయన సతీమణి కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ నేతృత్వంలో పోలేరమ్మతల్లి, మహాలక్ష్మమ్మ అమ్మవారికి మండల పూజలు నిర్వహించారు. పోలేరమ్మతల్లి అమ్మవారి ప్రతిష్ట జరిగి 41 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఈపూజా కార్యక్రమాలు నిర్వహించారు. 41రోజులు గ్రామ ప్రజలు నిత్యం అమ్మవారికిపూజలు, అభిషేకాలు,భజనలు నిర్వహించారు.సోమవారం అమ్మవారికి మండల పూజలు,అభిషేకాలు నిర్వహించారు.పుట్టా,సుబ్రమణ్యంనా యుడు మాట్లాడుతు అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షింగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ గ్రామాబి. వృద్ధికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపివేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి,ఎమ్మేల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పూజా కార్యక్రమాల భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

పదోవవార్డులో ప్రశాంతమ్మ పాలన విజయవంతం

బుచ్చి జనవరి 5 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 10 వార్డులో ప్రశాంతమ్మ ప్రజాపాలన ప్రజా సమస్యలపై పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్లు సుప్రజా మురళీ పాల్గొన్నారు. ప్రజలవద్ద నుండి అర్జీలు స్వీకరిం చారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు మాట్లాడుతు ఇప్పటి వరకు 1 వవార్డు నుండి 10 వార్డు వరకు తమ క్లస్టర్ పరిధిలో ఈకార్యక్రమం విజయవంతం జరిగిందని అన్నారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని పరిష్క రిం చడబడుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య , నగర్ టిడిపి అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, 11 వవార్డు బెల్లం మల్లారెడ్డి, కౌన్సిలర్ రాచూరు సత్యనా రాయణ, చిలకా బాలకుమార్,బిజెపి నగర్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్,జనసేన పార్టీ మండల అధ్యక్షులు మాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కలుగోళమ్మ తల్లి తిరుణాళ్ళు నిర్వహించాలి: ఎమ్మెల్యే

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : గతంలో ఎన్నడూ లేని విధంగా కావలి గ్రామ దేవత శ్రీ కలుగోల శాంభవి అమ్మవారి సంక్రాంతి తిరు నాళ్ళను అత్యంత వైభవంగా నిర్వహించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కోరారు. కలుగోలమ్మ తల్లిని ఎమ్మెల్యే దర్శించుకొని నియోజకవర్గం ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం సంక్రాంతి తిరుణాలలో ముఖ్యపాత్ర పోషించే వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చిన ఆలయాలు ఆర్థిక లాభలు తీసుకొస్తున్నాయని తెలిపారు. గతంలో జరిగి ఆగిన తెప్పోత్స వాన్ని తిరిగి కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు, ఆలయ పెద్దలు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఈ తిరుణాలలో పోలీసులు పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. దేవాదాయశాఖ ఈఓ ఆరవ రాధాక్రిష్ణ, ఆలయ ధర్మకర్త కసవరాజు, క్రిష్ణమోహన్, ఒకటవ పట్టణ సిఐ ఫిరోజ్, తహశీల్దార్ శ్రావన్‌కుమార్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, మాజీ అధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, పోలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

108,104 సేవలపై వైకాపా నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలి

నెల్లూరు,జనవరి5 ప్రభాతవార్త–విద్య నిత్యం ప్రజలకు అందుబాటులోఉంటూ ఎంతో మందికి పునర్జన్మని ప్రసాదిస్తున్న 108,104 అత్యవసర సేవలపై వైకాపా నాయకులు దుష్ప్రచారాలని చేస్తూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని జనసేన నేతలు మండి పడ్డారు. వైకాపా నేతలు చేపడుతున్న అబద్ధపు ప్రచారానికి వ్యతిరేఖంగా నిజా నిజాలను ప్రజలకు తెలిపేందుకు జనసేన నేతలు సోమవారం నగరంలోని స్థానిక అంబులెన్స్ సర్వీసు సెంటర్‌ను సందర్శించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, కోర్ కమిటి సభ్యులు నూనెమల్లికార్జున యాదవ్‌లు మాట్లాడుతు 108,104 వాహనాలు శిధిలావస్థలో ఉన్నాయని వైకాపా పాత చిత్రాలను చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ప్రస్తుతం 108 వాహనాలు 41, 104 సంచార వాహనాలు 43 వాడుకలో ఉంటూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవ చేస్తున్నాయన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేఇటువంటి సేవలపై వైకాపా నీతి మాలిన రాజకీయాలు మానుకోవలని సూచించారు.అంబులెన్స్ ల జిల్లా మేనేజర్ అశోక్, ఫ్లీట్ మేనేజర్ ప్రభాకర్, జనసేన పార్టీ కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, నాయకులు గుర్రం కిషోర్‌బాబు, ఏటూరి రవికుమార్ , హేమంత్, ప్రశాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

అండర్‌బ్రిడ్జి, ఫ్లైఓవర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఇంచార్జ్ మేయర్,కమిషనర్

నెల్లూరు కార్పోరేషన్, జనవరి 5 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కమిషనర్ వైఒ.నందన్‌లు స్థానిక అత్మకూరు బస్టాండు అండర్ బ్రిడ్జి ఫైఓవర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులను కార్పోరేషన్ నేషనల్ హైవే, ఆర్‌ఆంట్‌బి, పబ్లిక్‌హెల్త్ విభాగం అధికారుల తోకలసి సోమవారం పర్యవేక్షించారు. ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని అండర్ బ్రిడ్జి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో పూర్తి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ పనుల్లో భాగంగా అండర్‌బ్రిడ్జి ప్రాంతంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థఅడిషనల్ కమిషనర్ హిమబిందు,ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రఘునాథరావు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజనీ రింగ్ విభాగం అధికారులు రహంతుజానీ, రఘురాం, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తొణుకుమాల గ్రామ పంచాయితీలో భూ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

చిల్లకూరు, జనవరి 5, ప్రభాతవార్త మండలం తొణుకు మాల గ్రామ పంచాయతీలో భూ పట్టాదారుల పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, తొణుకుమాల సర్పంచ్ బొమ్మిళ్ళ త్రివిక్రమ్ ఉప సర్పంచ్ అరిపినేటి విజయ భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగిపాక వెంకటయ్య, గ్రామ ఉపాధ్యక్షులు కావలి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి రాగి చంద్రయ్య, బూత్ కన్వీనర్ గోవింద్ సురేష్, వాసు, కొండేటి మధు, మస్తానయ్య, ఎమ్మార్వో శ్రీనివాసులు, వీఆర్వో శ్రీనివాసులు, ఆర్ఐ పూర్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

తమ్మినపట్నం గ్రామపంచాయతీలో గ్రామ సభ కార్యక్రమం

చిల్లకూరు, జనవరి 5, ప్రభాతవార్త చిల్లకూరు మండలంలోని తమ్మినపట్నం గ్రామ పంచాయితీలో గ్రామ సభ కార్యక్రమంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి వికసిత్ భారత్, జి ఆర్ఏఎం జి పేరుగా మార్చడం జరిగిందని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం చైర్మన్ కోటా సతీష్ యాదవ్ అన్నారు. వంద రోజులు ఉన్న పని దినాలను 125 రోజుల వేతనం ఉపాధిహామీ ప్రజలకు వికసిత్ గ్రామం ప్రణాళిక అన్ని పథకాలను అనుసంధానం సాంకేతిక పరిజ్ఞానంతో ఉపాధి హామీ ఇవ్వడం జరుగుతుందని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం చైర్మన్ కోటా సతీష్ యాదవ్ తెలియజేసారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు చేయడం అనేది గ్రామపంచాయతీ ప్రణాళికలో అన్ని పథకాల అనుసంధానం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రమణయ్య, సర్పంచ్ మని, తిరుపతి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భత్తాని రామయ్య, బీసీ సెల్ లో గ్రామ అధ్యక్షుడు కొండూరు నాగూర్ బాబు, జనసేన నాయకులు శివాజీ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్‌ను ముక్కలు చేయడం సరికాదు - కోడూరు మీరా రెడ్డి

గూడూరు, జనవరి 5, ప్రభాతవార్త 16 మండలాలు ఉన్న గూడూరు డివిజన్‌ను జిల్లా చేయాలని ప్రజా సమితి కన్వీనర్ కోడూరు మీరారెడ్డి డిమాండ్ చేశారు. గూడూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఉన్న కారణంగా అభివృద్ధి జరగదని, తిరుపతికి వచ్చే ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులను కలిసేందుకే అధికారులకు సమయం సరిపోతుందన్నారు. ఇక ప్రజల సమస్యలు వారు పట్టించుకోరని తెలిపారు. గూడూరు నియోజకవర్గంలోని రెండు మండలాలను తిరుపతి జిల్లాలోనే ఉంచడంతో ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ప్రభుత్వం స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. గూడూరు డివిజన్‌ను ముక్కలు చేయడం సరికాదని, ప్రభుత్వం పునరాలోచించి గూడూరును జిల్లాగా గుర్తించాలని ఆయన వివరించారు. ఈ నెల 20వ తేదీపైన ప్రతి గ్రామము నుండి పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా కలిసి గూడూరుని జిల్లా చేయాలని పాదయాత్ర చేపడతామన్నారు.

వాకాటి ధనలక్ష్మికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

కావలి, జనవరి 5, ప్రభాతవార్త: కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తట్టవర్తి రమేష్ అత్త వాకాటి ధనలక్షమ్మ పెద్దకర్మ కార్యక్రమం సోమవారం స్థానిక జనతా పేటలోని ఆమె గృహం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనలక్ష్మమ్మ మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లుతెలిపారు.మండల ఆర్యవైశ్య సంఘంసభ్యులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బుడంగుంటలో రూ.89.03లక్షల వైపులైన్ పనులకు శంకుస్థాపన

కావలి, జనవరి 5 ప్రభాతవార్త : పట్టణంలోని 17వ వారుడ బుడంగుంటలో 15వ ఆర్థిక సంఘం నిధులు కింద రూ.89.03లక్షల వ్యయంతో పైపులైన్ పనులకు ఎమ్మెల్యే వెంకటక్రిష్ణారెడ్డి సోమవారం శంకుస్తాపన చేవారు. అనంతరం గ్రామంలోని బ్రహ్మంగారి గుడి, పోలేరమ్మ గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు చాలా కాలంగా తాగునీటి సమస్యతో బాధపడుతున్నారని నేటితో తాగునీటిసమస్యకు శాశ్వత పరిష్కారం అందించడం జరుగుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తాను ముందుటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, డిఈ సాయిరాం, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, సోమశిల మాజీ ఛైర్మెన్ కల్లగుంట మధుబాబునాయుడు, వార్డు ఇన్‌చార్జ్ పులిమి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భవన్‌లో జరిగిన డయల్ యువర్ ఎస్ఈ

జిల్లా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ ఎస్.బాల చంద్ర

నెల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త –వైద్యం సోమవారం విద్యుత్ భవన్‌లో జరిగిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి 10 ఫిర్యాదులు అందాయని జిల్లా విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టెక్నికల్ ఎస్.బాల చంద్ర తెలిపారు. అన్ని డివిజన్‌ల నుండి 10 ఫిర్యాదులు అందాయని ముఖ్యంగా ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు చేయలని, బిల్లింగ్ గురించి, సోలార్ విద్యుత్, లోఓల్టేజి, గృహ సర్వీస్‌కు టైటిల్ ట్రాన్స్‌ఫర్‌కు తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. 10 ఫిర్యాదులను సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్స్‌కు వెంటనే ఫోన్ చేసి తెలపడం జరిగిందని, వాటిని పూర్తి చేసి వెంటనే తెలుపలని తెలియజేశారు. ఈ డయల్ యువర్ ఎస్ఈ ప్రతి సోమవారం జరుగుతుందని, వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకుని వారి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టూటౌన్ ఎం.శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య, నరసింహారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నూతన సాంకేతికతను అందిపుచ్చుకోండి

– వేగవంతంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయండి – జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి వి.సుజాత

నెల్లూరు, జనవరి 5, ప్రభాతవార్త వైద్యం నెల్లూరు దర్గామిట్టలో ఉన్న జిల్లా టీబీ కంట్రోల్ కార్యాలయంలో అధునాతన హ్యాండ్ హెల్డ్ ఎక్స్‌రే పరికరాన్ని డీఎం అండ్‌హెచ్ఓ వి.సుజాత, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్‌కే ఖాదర్ వల్లితో కలిసి సోమవారం ప్రారంభించారు. కార్యాలయంలోని ఓపీ విభాగంలో ఈ పరికరాన్ని ప్రారంభించిన అనంతరం సుజాత మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడుకున్న ఈ ఎక్స్‌రే మిషన్ ద్వారా,ఐదు నిమిషాల్లో ఛాతి ఎక్స్‌రే తీయవచ్చని వెల్లడించారు. అంతే కాకుండా తీసిన ఎక్స్‌రే ద్వారా రిజల్ట్‌నికూడా ఐదు నిమిషాల్లో అందజేయవచ్చని తెలిపారు. ఈ పరికరాన్ని క్షేత్ర స్థాయిలో నెల్లూరు జిల్లా అంతటా ఉపయోగించుకోవాలని టీబీ నివారణ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఇంటెన్సిఫైడ్ టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో ఛాతి పరీక్షలు నిర్వహించేందుకు ఈ మిషన్ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా క్షయ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా వ్యవహరించిన అధికారులు - పల్లాల

వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త వింజమూరు ఎంపీపీ ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీపీ ఎన్నిక ఉన్న నేపథ్యంలో తమ పార్టీ బీ ఫాంతో గెలిచిన అభ్యర్థులతో మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేస్తున్న సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డగించి ఊటుకూరు ఎంపీటీసీని కిడ్నాప్ చేశారని ఇది ప్రజాస్వామ్యాన్ని కూని చేసే విధంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక పాలస్తీనాలో ఉన్నామా అని ఎద్దేవ చేశారు. అనైతికంగా ఎంపీపీ ఎన్నిక జరగడం చట్ట విరుద్ధమని న్యాయస్థానాన్ని ఆశ్రయించి అప్రజాస్వామ్యంగా జరిగిన ఈ ఎన్నికను సవాల్ చేస్తామని అన్నారు. పోలీసు అధికారులు చూస్తుండగానే తమ ఎంపీటీసీని తీసుకెళ్తున్న పట్టించుకోలేదని మహిళ అని చూడకుండా రక్త గాయాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ అలీ, నాయకులు, ఇతర నాయకులు, ఎంపీటీసీలు ఉన్నారు.

తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి సన్మానం

కోట, జనవరి 5 ప్రభాతవార్త తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మిని సోమవారం కోట మండల మాజీ ఎంపీపీ నల్ల పరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమేరకు ఆమెను శాలువాతోసన్మానించారు. ఆయన వెంట కోటఎంపిటిసి మొబిన్‌బాషా, ఉప సర్పంచ్ భాస్కర్ ఉన్నారు.

కోడిపందేలపై దాడులు

కోట, జనవరి 5 ప్రభాతవార్త కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామ సమీపంలో సోమవారం ఎస్ఐ పవన్‌కుమార్ కోడిపందేల నిర్వహణపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడు కోళ్లు, పలువురు జూదరులు, 1200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పవన్‌కుమార్ గ్రామస్థులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సందర్భంగా ఎవరూ కోడిపందేలు నిర్వహించరాదని సూచించారు. ఎవరైనా కోడిపందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

జెసిని కలిసిన బీద, పాశం, కురుగొండ్ల

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 5, ప్రభాతవార్త జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో జా యింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును మర్యాదపూ ర్వకంగా కలిసిన శాసనమండలి సభ్యులు, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అనంతరం గూడూరు వెంకటగిరి నియోజకవర్గాల రెవెన్యూ సమస్యలపై జాయింట్ కలెక్టర్‌తో చర్చించారు.

ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 5, ప్రభాతవార్త సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కుంకుమ పూడి ఎస్సీ కాలనీవాసులు, చెముడుగుంట గ్రామం,వెంకటాచలం మండలం వారు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు ఆర్పిఐ పార్టీ అధ్యక్షుడు మాబు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. గ్రామ సచివాలయం నుంచి కుంకుమపుడి ఎస్సీ కాలనీకి వెళ్ళు సిమెంటు రోడ్డు ఆక్రమణకు గురై వాహనములు వచ్చు పోవుటకు ఇబ్బందికరంగా ఉన్నాయి. ఒక వాహనం వచ్చిన రెండవ వాహనం ఆగి రావలసి ఉన్నదని ఈ విధమైన ప్రయాణం కడు ప్రమాదకరంగా ఉన్నదని కుంకుమ పూడి ఎస్సీ కాలనీ వాసుల రోడ్లు కూడా కబ్జాకి గురి అయ్యి ఉన్నాయని తెలియజేసారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు, జనవరి 5 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు ధనుంజయరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో శివాలయ భక్తబృందం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వింజమూరు ఎంపీపీగా హైమావతి ఏకగ్రీవం

– నాటకీయపరిణామాల మధ్య ఎన్నిక – ముగిసిన ఉత్కంఠ

వింజమూరు, జనవరి 5, ప్రభాతవార్త వింజమూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో సోమవారం జరిగిన ఎంపీపీ ఎన్నికలో వనిపెంట హైమావతి ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ ఎన్నికల పరిశీలకులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు రిటర్నింగ్ అధికారిగా నిర్మలాదేవి సహాయ రిటర్నింగ్ అధికారిగా ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఎన్నికల పక్రియను ప్రారంభించారు. మండల ఉపాధ్యక్షులు వింజమూరు ఒకటవ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు ఆనంది రమణయ్య హైమావతి పేరును ప్రతిపాదించగా మండలు పాధ్యక్షురాలు శంఖవరం ఎంపీటీసీ సభ్యురాలు బసిరెడ్డి సుమలతను బలపరిచారు. దాంతో వనిపెంట హైమావతి నామినేషన్ ఒక్కటే ఉండడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. సోమవారం ఉదయం నుంచి ఉత్కంఠ భరితంగా వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు నిర్వహించారు. కొన్ని రోజులుగా జరుగుతున్న రాజకీయ హైడ్రామ క్యాంపులు ముగిసి ఎంపీటీసీలు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. టీడీపీ, వైసీపీ మధ్య తీవ్ర స్థాయిలో